# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శనివారం | 18 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 8







# శివోహం

- దారులన్నీ ఎములాడకే...
- మహా శివరాత్రి జాతరకు ముస్తాబైన వేములవాడ
- భక్తుల సౌకర్యం కోసం భారీ ఏర్పాట్లు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 16, (మనం న్యూస్): మహా శివరాత్రి జాతరకు వేములవాడ రాజన్న క్షేత్రం ముస్తాబైంది. శుక్రవారం నుంచి మహాశివ రాత్రి జాతర వేడుకలు ప్రారంభం కాగా, ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింభించేలా ఆధ్యాత్మికతకు అద్దం పట్టేలా మహా జాతర వేడుకలను నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. దేవాదాయశాఖ, జిల్లా ఉన్నతాధికారులు జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మహా జాతరకు రెండు లక్షలమందికి పైగా భక్తులు వస్తారనే అంచనాలతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రాజన్న ఆలయం లో భక్తులకు దర్శనాల కోసం ఆలయంలో ఉన్న 4 కిలోమీటర్ల మేరకు ప్రత్యేక లైన్లను ఏర్పాటు చేశారు. ఆలయ గోపురాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణం గుడి చెరువు ప్రాంతాల్లో భక్తులకు నీడ కల్పించేందుకు షామియానాలు వేయించారు. భక్తులకు వైద్యం, శాంతిభద్రతలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వసతిగదులు, రవాణా సౌకర్యాలు, దర్శనాలు ఇతర ఏర్పాట్లపై మిగతా 8లో..







నాయకులు ప్లెక్సీల్లో కాదు..

# ప్రజల గుండెల్లో ఉండాలి

- ఎన్నికల కోసం కార్పొరేట్ వ్యక్తులు డ్రామాలు ప్రారంభించారు
- ప్రజా సంక్షేమం పట్టని వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి
- వేములవాడ శాసనసభ్యులు రమేష్‌బాబు

2లో



# అధికార వ్యవస్థకు విలువనీయని బిఆర్ఎస్ పాలన



తిమ్మాపూర్, ఫిబ్రవరి17(మనం న్యూస్): బిఆర్ఎస్ పరిపాలనలో అధికార వ్యవస్థ కు విలువలు లేవని కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్య క్షులు, కొండపల్కల ఎంపిటిసి సభ్యులు గుర్రాల వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఆరోపించారు. ప్రజా గోస-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని వచ్చునూర్, గొల్లపల్లి గ్రామాల్లోని శక్తికేంద్రాల్లో వేర్వేరుగా జరిగిన కార్నర్ మీటింగ్ లకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించే అధికారాలు కూడా సంబందింత అధికారులకు లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని ఎద్దేవా చేశారు. సాంకేతిక పరమైన ఏ చిన్న సమస్య ఎదురైనా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెవెన్యూ పరమైన సమస్యలు వచ్చినప్పుడు తహసీల్దార్ దగ్గరికి వెళ్తే ఆర్డీవో దగ్గరికి వెళ్లాలని ఆయన దగ్గరికి వెళ్తే కలెక్టర్ దగ్గరికి వెళ్లాలని అటూ, ఇటూ తిప్పుతూ ప్రజలకు నరకం చూపిస్తున్నారని అన్నారు. అనవసరమైన పథకాలు పెట్టి ప్రజా ధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ పనుల్లో పారదర్శకత లోపించి, అవినీతి మాత్రమే కనిపిస్తుందని అన్నారు.ప్రజలందరి సంక్షేమం అభివృద్ధి కోసం ఆలోచన చేసే విధానం బీజేపీ కే ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆరోపించారు.దేశ ప్రజల సంక్షేమం తో పాటుగా, దేశ సమగ్రత విషయంలో అనునిత్యం ఆలోచన చేసే మోడీ ని విమర్శించే పార్టీ లు త్వరలో కనుమరుగు అవుతాయని అన్నారు.అందుకే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేలా ప్రజలను చైతన్యం చేయాల్సిన భాద్యత కార్యకర్తలదేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ వైపల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రజలఆరోగ్య భద్రత కోసం ఐదు లక్షల రూపాయల ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకువచ్చింద న్నారు. ముదిరాజ్ కులస్తులకు ఐదు లక్షల ఉచిత భీమా సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు.రాష్ట్ర పరిస్థితి ఐదు లక్షల కోట్ల అప్పుల్లో ఉందని ఆరోపించారు.రైతులకు ఉచిత ఎరువులు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016, వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక విధాలుగా సామాన్య ప్రజానీకాన్ని కెసిఆర్ సర్కార్ మోసం చేసిందన్నారు.ఎక్కడ లేని విధంగా కరెంట్, ఆర్టీసీ చార్జీలను పెంచుతున్నారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు చేరే విధంగా పని చేయాలని,బూత్ మరియు శక్తి కేంద్రాల వారిగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఇటీవల రోడ్ ప్రమాదం నకు గురైన దళిత మోర్చా నాయకులు ఉప్పులేటి బాబు ను నాయకులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,శక్తి కేంద్ర ఇంచార్జి బూట్ల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు దూలం కిరణ్,ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,సీనియర్ నాయకులు లక్ష్మణాచారి, దళితమోర్చా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి జీవన్,బూత్ అధ్యక్షులు నిమ్మనగొట్టు శంకర్,బండి స్వామి,బల్ల హరీష్, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు



ముత్తారం,ఫిబ్రవరి 17 మనం న్యూస్ ః ముత్తారం మండలంలోని ఓడేడు,ముత్తారం,అడవిశ్రీరాంపూర్ గ్రామాలలో బాధిత కుటుంబాలను శుక్రవారం రాత్రి జడ్పిచైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. ఓడేడులో శ్రీపాతి మొగిలిగౌడ్, లింగయ్య తల్లితో పాటు కట్ల రమణయ్య కూతురు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ముత్తారంలో సలాకుల నాగరాజు అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పుట్ట మధు పరామర్శించారు. మృతుల ఫోటోకు పూలదండ వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్,ఆర్ బిఎస్ మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి,పిఎస్ఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,నాయకులు అల్లాడి యాదగిరిరావు,ఇల్లందుల అశోక్‌గౌడ్, శీలం తిరుపతి,పూదరి మహేందర్,వెల్మరెడ్డి సంజీవరెడ్డి,పప్పు చంద్రమౌళి, బేద సంపత్ ఉన్నారు.

# మట్టి లేని రోడ్లను చూడటమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి

చిగురుమామిడి, ఫిబ్రవరి 17,(మనం న్యూస్) : గ్రామాల్లో మట్టి లేని రోడ్ల ను చూడటమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆదేశాను సారం మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం కింద రూ. 35 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. మండలంలో చాలా గ్రామాల్లో ఇప్పటికి సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగతా ప్రగతి దశలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జంగా రమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సర్పంచ్ పెద్దపల్లి భవానీ అరుణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి గున్నాల రాంఖీ, వార్డు మెంబర్లు బుర్ర మనెమ్మ, కో ఆప్షన్ సభ్యులు బింగి లక్ష్మీ నారాయణ, సబ్బని మంజుల సంపత్, పీఏసీఎస్ డైరెక్టర్లు పోతరవేణి శ్రీనివాస్, గ్రామ బీఆర్ఎస్ శాఖాద్యక్షులు తోడేటి శ్రీనివాస్‌గౌడ్, మీస శ్రీనివాస్, రాధరపు అయిలయ్య,



తవుటు విశ్వనాథ్, పిల్లి మల్లయ్య, కారోబార్ బింగి గణేష అల్లెపు కొమురయ్య, బర్రె శ్రీనివాస్, శారద తదితరులు ఉన్నారు.

## తిమ్మాపూర్ సీఐని కలిసిన చిగురుమామిడి ఎస్ఐ



చిగురుమామిడి, ఫిబ్రవరి 17,(మనం న్యూస్) : తిమ్మాపూర్ సీఐగా బాద్యతలు స్వీకరించిన రమేష్‌ను శుక్రవారం చిగురుమామిడి మండల ఎస్ఐ డి. సుధాకర్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా పూల మొక్కను అంధించి ఘన స్వాగతం పలికారు.అనంతరం మండలంలోని కేసుల పరిస్థితి, శాంతి భద్రతల వివరాలను వివరించారు.

# రైతుల వినూత్న నిరసన




వీణవంక- ఫిబ్రవరి17 (మనంన్యూస్) : మండలంలోని చల్లూరు, ఇప్పలపల్లి గ్రామాల్లోని రైతులు అనుమతులు లేని అక్రమ ఇసుక, డంపింగ్ చేయాన్ని నిరసిస్తూ చేపట్టిన దీక్ష నాలుగవ రోజుకు చేరుకుంది. శుక్రవారం రైతులు మొకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహసీల్దార్, మండల పోలీస్‌స్టేషన్‌లో అక్రమ ఇసుక డంపింగ్‌లపై ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రజల నమ్మకం పోయేలా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ముదిగంటి వెంకట్‌రెడ్డి, గొడుగు వినోద్‌కుమార్ యాదవ్,మెతుకు కోమల్‌రెడ్డి, ఎనగంటి రవీందర్, గోపు తిరుపతిరెడ్డి, వేల్పుల సాగర్, కర్నాల రాజేందర్, కొలిపాక తిరుపతి ,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు




తిమ్మాపూర్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్)ః ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను రాష్ట్ర సాంస్క ృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ సారథ్యంలో శుక్రవారం మానకొండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మహాత్మానగర్ గ్రామంలోని మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసిన రసమయి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బిఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల రమేష్, నియోజకవర్గంలోని ఎంపిపిలు, జడ్పిటిసి సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కరీంనగర్‌లో....** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 69 వ జన్మదిన వేడుకలను నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో స్థానిక




తెలంగాణ చౌక్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 69 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి, స్వీట్లు, పూల, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం భగత్‌నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన జన్మ వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల సందర్భంగా రేకుర్తి శివాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ వంగల శ్రీదేవి ఆధ్వర్యంలో టవర్ సర్కిల్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు. 59వ డివిజన్ కార్పొరేటర్ గందె మాధవి ఆధ్వర్యంలో లేబర్ అడ్డా వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి కార్మికులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. 30వ డివిజన్ కార్పొరేటర్ నేతికుంట యాదయ్య ఆధ్వర్యంలో స్థానిక క్యాన్సర్ హాస్పిటల్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించి, రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు నారదాసు వసంతరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల సందర్భంగా స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి అనాథాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. మైనార్టీ విభాగం నాయకులు యూసుఫ్ ఆధ్వర్యంలో స్థానిక కరీముల్లా దర్గాలో కెసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్ రావు, సుడా చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణారావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**శంకరపట్నంలో....** శంకరపట్నం మండలంలో సిఎం కెసిఆర్ జన్మదిన



వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన యోధుడు కెసిఆర్ అని కొనియాడారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన కెసిఆర్ పేద, బడుగు, బలహీనవర్గాలు, రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. ఆసరా పెన్షన్, కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ వంటి పథకాలను పేద ప్రజల కొరకు అందించిన గొప్ప నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పల్లె సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గజ్జల హనుమంత్, హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, కొత్తగట్టు దేవాలయ చైర్మన్ సాగి మలహాలరావు, మెట్టుపల్లి సహకార సంఘం చైర్మన్ సంజీవరెడ్డి వివిధ గ్రామాల, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జమ్మికుంటలో...** ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ దర్గాలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెడిసిసి బ్యాంక్ చైర్మన్ పింగిళి రమేష్, స్థానిక జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషిచేసిన వ్యక్తిగా కెసిఆర్ చరిత్రతో పాటు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో కెసిఆర్ చేస్తోన్న కృషి అనిర్వచనీయమన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏ విధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారో, అదే విధంగా దేశ ప్రధానిగా యావత్ భారతావనిని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతారని అనేక మంది ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ ప్రధానమంత్రి కావాలని అనేక రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని తెలిఆపరు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కనపర్తి లింగారావు, బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లి సదయ్య, ఎంపిటిసి సభ్యులు రాచపల్లి రాజయ్య, సైదాబాద్ సర్పంచ్ రాజారాం, మడిపల్లి ఉపసర్పంచ్ సత్యం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబేద్కర్, పోచయ్య అశోక్, మత పెద్దలు, బిజిగిరి షరీఫ్ దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి

కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్)ః ఈ నెల 19వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా భట్రాజు సంఘ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘ ప్రతినిధులు అంబటి మధుసూధన్‌రాజు, కాంచ నపల్లి మహేందర్‌రాజులు పిలుపునిచ్చారు. నగరం లోని పద్మనగర్‌లో ఉన్న భట్రాజు భవనంలో నిర్వ హించనున్న ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి సభ్యులు హాజరుకావాలని కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ హైదరాబాద్‌లోని భట్రాజు ఆత్మ గౌరవ భవనానికి 20గుంటల స్థలంతో పాటు 50లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. అదే విధంగా కరీంనగర్‌లో మంత్రి గంగు ల కమలాకర్ ప్రత్యేక చొరవతో జిల్లా సంఘ భవనం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మరిన్ని నిధులు కేటాయి స్తామని మంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సంఘ సభ్యుల అభివృద్ధికి సహకరిస్తున్న సిఎం కెసిఆర్, మంత్రి గంగుల కమలాకర్ లకు కృత జ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో భట్రాజు సంఘ ప్రతినిధులు చెన్నమాధవుని



సత్యనారాయణ రాజు, అంబటి రవీందర్ రాజు, అంబటి మధుసూదన్ రాజు, కాంచనపల్లి మహేందర్ రాజు, సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్)ః మండలంలోని శాయంపేట గ్రామంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం జమ్మికుంట కౌన్సిలర్లు మణికాంత్, పవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ లీడ్ డిస్టిక్ మేనేజర్ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ పొదుపు ఖాతాలు, ఇన్సూరెన్స్, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, రూపే కార్డు వినియోగం, సుకన్య సమృద్ధి యోజన గురించి వివరించారు. అలాగే ఆన్‌లైన్ ట్రాన్సక్షన్, ఆన్‌లైన్ సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.

## ఉత్సవాలకు సిద్ధమైన గుజ్జులపల్లి శివాలయం



సైదాపూర్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్)ః సైదాపూర్ మండలం గుజ్జులపల్లి గ్రామంలోని అతి పురాతన శ్రీ రాజరాజేశ్వర ఆలయం శివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. గ్రామానికి చెందిన యువకులు ఆలయాన్ని వైభవంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించేందుకు సౌకర్యాలు కల్పించారు. పర్వదినం రోజైన శనివారం ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు జరుపనున్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

## కళాశాలల్లో వేళలను ఖచ్చితంగా పాటించాలి

**జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్**



కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్)ః జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో వేళలను ఖచ్చితంగా పాటించేలా ప్రిన్సిపాళ్లు చర్యలు తీసుకోవాలని, అన్ని కళాశాలల సిబ్బంది ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు తప్పనిసరిగా హాజరు పాటించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయంలో కళాశాల సిబ్బంది రోజువారీ హాజరును ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్ లైవ్ మానిటరింగ్ ద్వారా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 210 మంది రిజిస్టర్ చేసుకున్నారని, ఆయా కళాశాలల్లో సిబ్బంది రోజువారీ హాజరును జిల్లా కేంద్రం నుండి పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ప్రతీరోజు హాజరును ఇంటర్ విద్యా కార్యాలయంలోని సిబ్బంది పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఒకవేళ ఆలస్యంగా వచ్చిన సిబ్బంది నమోదు చేసుకుంటే అటెండెన్స్ ఐడీ, సమయం తదితర వివరాలను ఎప్పటికపుడు సంబంధిత రిజిస్టరులో నమోదు చేస్తూ నెలవారీ రిపోర్టులను మదింపు చేయనున్నట్లు తెలిపారు. ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశానుసారం నెలవారీ రిపోర్టులు జిల్లా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

### నాయకులు ఫ్లెక్సీల్లో కాదు..

# ప్రజల గుండెల్లో ఉండాలి

**- ఎన్నికల కోసం కార్పొరేట్ వ్యక్తులు డ్రామాలు ప్రారంభించారు**

**- ప్రజా సంక్షేమం పట్టని వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి**

**: వేములవాడ శాసనసభ్యులు రమేష్‌బాబు**



కోనరావుపేట, ఫిబ్రవరి 17 (మనం న్యూస్)ః నాయకులంటే ఫ్లెక్సీలకే పరిమితం కాకూడదని, ప్రజల గుండెల్లో నిలిచిన వారే నాయకులవుతారని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు వ్యాఖ్యానించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొంత మంది కార్పొరేట్ వ్యక్తులు ప్రజల్లో ప్రత్యక్షమై లేని ప్రేమను ఒలకబోస్తున్నారని, అలాంటి వారికి వేములవాడ గడ్డపై స్థానం లేదని తేల్చిచెప్పారు. శుక్రవారం కోనరావుపేట మండలం నాగారంలో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణ పనులను ఆయన భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రమేష్‌బాబు మాట్లాడుతూ కార్పొరేట్ ఆస్పత్రులను స్థాపించి కోట్ల రూపాయల ఆర్జనే ధ్యేయంగా ముందుకు సాగుతోన్న వారికి ప్రజా సమస్యలు, సంక్షేమం పట్టదన్నారు. ప్రజలపై ప్రేముంటే వారి కార్పొరేట్ ఆస్పత్రులను ధర్మాసుపత్రులుగా మార్చి, పేదలందరికీ ఉచిత వైద్యం అందిస్తారా..? అని సవాల్ విసిరారు. కార్పొరేట్ ఆస్పత్రి, వైద్య కళాశాలను నిర్వహిస్తోన్న వ్యక్తులు ఇప్పటి వరకు ఒక్క బిసి బిడ్డకు ఉచితంగా ఎంబిబిఎస్ సీటును అందించారా అని ప్రశ్నించారు. ప్రతి ఏటా ప్రజల నుంచి వంద కోట్ల రూపాయలను గుంజుతూ, కోటి రూపాయలను చిలకరిస్తూ ఏదో ఉద్ధరిస్తున్నామని ప్రకటనలు ఇచ్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నిక కాక ముందు నుంచే జిల్లా వ్యాప్తంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు రమేష్‌బాబు గుర్తు చేశారు. జర్మనీ నుంచి తెచ్చిన రెండు వందల కోట్ల రూపాయల నిధులతో వాటర్ ట్యాంకులు, మినరల్ వాటర్ ప్లాంటుల నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు. నాటి నుంచి నేటి వరకు వేములవాడ తనకు ఓ నియోజకవర్గం కాదని, ఈ ప్రాంతంతో తనకు పెగుబంధముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, ఎంపిపి ఎదురుగట్ల చంద్రయ్య, వైస్ ఎంపిపి వంగపల్లి సుమలత శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ భాస లావణ్య శ్రీనివాస్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గోపు పరశురాములు, సింగిల్ విండో చైర్మన్లు, ఎంపిడివో రామకృష్ణ, తహసిల్దార్ నరేందర్, అన్ని గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, బిఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూంలతో పేదింటి కల సాకారం

**: నాస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు**

**- దమ్మన్నపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు భూమి పూజ**



గంభీరావుపేట, ఫిబ్రవరి 17 (మనం న్యూస్)ః రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేదింటి కలను సాకారం చేస్తున్నారని నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో నిర్మించ తలపెట్టిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పలు సంక్షేమ పథకాల అమలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి వల్ల దేశవ్యాప్తంగా ప్రజలు తెలంగాణ వైపు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి లక్ష్మి, ఎంపిపి వంగ కరుణ, జడ్పిటిసి సభ్యులు కొమరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాలవ్వ, ఎంపిటిసి సభ్యులు కవిత, మండల, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, పెద్దవేని వెంకటిరాజు, నాయకులు హనుమంతరావు, వేణు, జంగంపల్లి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు భావోద్వేగ అంశాలపై అవగాహన కల్పించాలి

**కేంబ్రిడ్జ్ పాఠ్య ప్రణాళిక సౌత్ ఇండియా హెడ్ త్రినారాయ్**



కరీంనగర్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్)ః నేటి పోటీ ప్రపంచంలో చిన్నారుల్లో సామాజిక భావోద్వేగా అంశాల పట్ల అవగాహన కల్పిస్తే, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా మారుతారని కేంబ్రిడ్జి పాఠ్య ప్రణాళిక సౌతిండియా హెడ్ త్రినా రాయ్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ నగరంలోని ఐవివై విద్యాసంస్థల ఐదవ వార్షిక వేడుకలను రంగినేని గార్డెన్స్‌లో శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన త్రినా రాయ్‌తో పాటు అమీబా ఎడ్యుకేషనల్ సర్వీసెస్ సిఇవో శుభా శ్రీనివాస్, ఐవి పాఠశాల చైర్మన్ పసుల మహేష్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐవీవై విద్య సంస్థ పాఠ్యాంశాలతో పాటు పిల్లలను అన్ని రకాలుగా సంసిద్ధులను చేసే విషయం లో దృష్టి పెడుతుందన్నారు. ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణంలో వినూత్న పద్ధతుల్లో పాఠ్యాంశాలు బోధించడమే తమ విద్యా సంస్థ ప్రత్యేకత అని స్పష్టం చేశారు. కోవిడ్ కారణంగా కలిగిన నష్టాన్ని వినూత్న పద్ధతుల ద్వారా పరిష్కరిస్తూ, పిల్లలకు ప్రాథమిక అంశాల అవగాహనపై దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. పిల్లలను ప్రపంచ పౌరులుగా తయారు చేయటమే లక్ష్యంగా, సంస్థ ముందుకు సాగుతుందన్నారు. జాతీయ విద్యా విధానంతో ఐవీవైని అనుసంధానం చేసే విధానం పై వివరించారు. అంతర్జాతీయ బోధనా పద్ధతులను అనుసరిస్తూ, విద్యార్థుల్లో ప్రపంచ పరిజ్ఞానం పై ఆసక్తి పెంచేలా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కేంబ్రిడ్జ్ పాఠ్యాంశాల తరహాలో విద్యను బోధిస్తుండగా, పిల్లలు ఆట మార్గంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నేర్చుకుంటారని అన్నారు. చిన్నారి దశనుండి వినూత్న పద్ధతులతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కేంబ్రిడ్జి పాఠ్య ప్రణాళిక యొక్క ప్రత్యేకత అన్నారు.విద్యను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడుతూ పాడుతూ నేర్చుకోవడమే దీని ప్రత్యేకత అన్నారు. జాతీయ విద్యా విధానంతో చక్కగా అనుసంధానం చేస్తూ అంతర్జాతీయ బోధన పద్ధతులను అనుసరిస్తున్నారని సుమా శ్రీనివాస్ కొనియాడారు. ఈ వేడుకల్లో చిన్నారుల ఆటపాటలతో పాటు, బోనాల నృత్యం, లుంగీ డాన్స్ చాలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పసుల జయశ్రీ, ప్రిన్సిపాల్ జాయిసి, ఉపాధ్యాయినులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖాతాదారుల సహకారంతోనే బ్యాంకు అభివృద్ధి

**: యూనియన్ బ్యాంక్ సిజిఎం సురేష్‌చంద్ర**

**- గంభీరావుపేటలో బ్యాంక్ నూతన భవనం ప్రారంభం**

గంభీరావుపేట, ఫిబ్రవరి 17 (మనం న్యూస్): ఖాతాదారుల సహకారంతోనే బ్యాంకు అభివృద్ధి జరుగుతుందని, అందుకు ప్రతి ఒక్క ఖాతాదారుడు బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ సురేష్ చంద్ర తేలి అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు నూతన భవనంతో పాటు ఏటీఎం కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక బ్రాంచిలో లాకర్ సదుపాయంతో పాటు బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. డిపాజిట్ల సంఖ్య పెరగడానికి ప్రతి ఒక్క ఖాతాదారులు కృషి చేయాలన్నారు. అవసరమున్న వారికి రుణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క ఖాతాదారుడు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తిస్థాయి సిబ్బంది అధునాతన సేవలు అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, వారి సేవలను ప్రతి సద్వినియోగం చేసుకొని బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కటకం శ్రీధర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు



మల్లు గారి నర్సాగౌడ్, బ్యాంకు రీజినల్ హెడ్ అరుణ్ కుమార్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ రవి, చీఫ్ మేనేజర్ ప్రేమ్ కుమార్, ఎల్ డిఎం మల్లికార్జున్‌లతోపాటు బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం పట్టివేత

తిమ్మాపూర్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ చౌరస్తాలో అక్రమంగా తరలిస్తోన్న రేషన్ బియ్యాన్ని ఎల్ఎండి పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. బొమ్మకల్ గ్రామానికి చెందిన నేరెళ్ల సాయికుమార్ అనే వ్యక్తి అరెపల్లి, రేకుర్తి గ్రామ శివారుల్లోని పలువురి నుంచి సేకరించిన సుమారు 110 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని వ్యాన్‌లో సిద్దిపేటకు తరలిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సాయికుమార్‌తో పాటు డ్రైవర్ రెడ్డివేని రాజేశంలను అరెస్టు చేసి, వాహనాన్ని ఎల్ఎండి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సిఐ రమేష్, ఎల్ఎండి ఎస్సై ప్రమోద్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండలం రాజేశ్వరరావు నగర్ కాలనీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాజేశ్వరరావు నగర్ ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ జెండా, పార్టీ గుర్తు అయిన కారు ప్రతిమను జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కెసిఆర్ పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం రాజేశ్వరరావు నగర్ కాలనీ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజన సంబంధించి గివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల పావని, ఎంపిపి వంగ కరుణ, జడ్పిటిసి సభ్యులు కొమిరి శెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, గంభీరావుపేట సర్పంచ్ కటకం శ్రీధర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మోతే రాజిరెడ్డి. గివ్ ఫౌండేషన్ నిర్వాహకులు సాకేత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, కోళ్ళ మద్ది, గజ సింగవరం సర్పంచులు కేశవరావు, సుతారి బాలరాజ్, ఎంపిటిసి సభ్యులు అంజిరెడ్డి, బిఆర్ఎస్ మండల, పట్టణ శాఖ అధ్యక్షులు పాపాగారి వెంకటస్వామిగౌడ్, పెద్దవేణి వెంకటి, నాయకులు అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, వంగ సురేందర్ రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, కమ్మరి రాజారాం, పిట్ల బాబు, చెవుల మల్లేశంలతోపాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కొత్తపల్లిలో....** కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 68వ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం పట్టణంలోని సంఘం చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం రుద్ర రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు నూరేళ్లు మరెన్నో పుట్టినరోజు లు జరుపుకోవాలని, దేశ ప్రధానమంత్రి కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు, వాసాల రమేష్, జేరిపోతుల మొండయ్య, గండు రాంబాబు, చింతల సత్యనారాయణ రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్లు ఎండి.ఫక్రుద్దీన్, చిట్టిపల్లి ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు వేముల శేఖర్, జేరిపోతుల శ్రీకాంత్, గున్నాల రమేష్, ఎస్‌కె.బాబా, ఎండి.జమీలుద్దీన్, కట్ల సుధాకర్, ఎస్కే.ఖాన్, భోగ సుదర్శన్, దూస మునిందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తిమ్మాపూర్‌లో....** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి రామకృష్ణారావు, జడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముద్దసాని సులోచన శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అడప శ్రీనివాస్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జి గుర్రం కిరణ్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల మధు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు శాతరాజు యాదగిరి, నెల్లి శంకర్, దండుబోయిన శేఖర్, పిండి సందీప్, గొల్ల శ్రీనివాస్, ఆరెపల్లి కిరణ్, ఇస్కుల్ల ఆంజనేయులు, రామగిరి ఆంజనేయులు, పడాల శంకరయ్య గౌడ్, పోలాడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపల్లిలో.....** కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్‌లో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ , జడ్పిటిసి సభ్యులు పిట్టల కరుణ రవీందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, మండల పార్టీ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్‌లు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సాబీర్ , సర్పంచ్ కడారి శాంత శ్రీనివాస్, ఉప సర్పంచ్ పెంచాల శ్రీలత తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు పెరిక శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు పెరుక లక్ష్మణ్ రావు, పెంచాల ఆంజనేయులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**చిగురుమామిడి....** మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ కొత్త వినీత



శ్రీ నివాస్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణ పథకాలు దేశ ప్రజలందరూ కోరుకుంటున్నారని, కేసీఆర్ ప్రధాని అయితే దేశం మరింత అభివృద్ధి పథకంలో దూసుకెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అద్యక్షులు పెనుకుల తిరుపతి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజిత కృష్ణమాచారి, సర్పంచులు సుద్దాల ప్రవీన్, ముప్పిడి వెంకట నరసింహారెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఒంటెల కిషన్‌రెడ్డి, ముక్కెర సదానందం, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, విద్యార్థి విభాగం అద్యక్షులు బోయిని మనోజ్, గ్రామ శాఖాద్యక్షులు ఎస్కే సిరాజ్ పాషా, పిల్లి వేణు, గీట్ల తిరుపతిరెడ్డి, తోడేటి శ్రీనివాస్, శ్యామకూర సంపత్‌రెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి పోగాకుల శ్రీకాంత్, నాయకులు నాగెల్లి రాజిరెడ్డి, దురిశెట్టి రమేష్, క్రిష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, చంద్రయ్య, శ్రీనివసా రవి తదితరులు ఉన్నారు.





## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన పూర్వ విద్యార్థి



కోనరావుపేట, ఫిబ్రవరి 17 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఆదే పాఠశాల పూర్వ విద్యార్థి కేతిరెడ్డి గంగారెడ్డి తన సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మెరుగైన ర్యాంకును సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని కోరారు. స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేసిన ఆయనకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి శ్రీనివాస్, గుండా తిరుపతి గౌడ్, ఉపాధ్యాయులు యూసపు ద్దీన్, కవిత, గోనె బాల్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథనిలోని మాతా శిశు ఆసుపత్రి సందర్శన

### - సమాజిక వైద్యశాలలో సౌకర్యాలకు కృషి చేస్తాం

### - వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్



మంథని,ఫిబ్రవరి 17 మనం న్యూస్ ః మంథనిలోని మాతా శిశు ఆసుపత్రిని వైద్య పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులు,సిబ్బందితో ఆసుపత్రిలో సమీక్ష నిర్వహించారు. అనంతరం రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవలను పై ఆరా తీశారు. మాతా శిశు,సామాజిక వైద్యశాలలో సౌకర్యాలకు కృషి చేస్తానని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపర్టెంట్ శ్రీధర్,కోఆర్డినేటర్ వాసుదేవరెడ్డి,మంథని ఆసుపత్రి సూపండెంట్ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కాల్వశ్రీరాంపూర్ మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా దుర్గం మల్లేష్ ఏకగ్రీవ ఎన్నిక



కాల్వశ్రీరాంపూర్ ,ఫిబ్రవరి 17 మనం న్యూస్ ః మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గన్ని శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దుర్గం మల్లేష్,ఉపాధ్యక్షులుగా మేడి దేవేందర్ గౌడ్, బెజ్జల ప్రభాకర్,ప్రధాన కార్యదర్శిగా వడ్లూరి రాజేశ్వర రావు, కోశాధికారిగా గాజర్ల వెంకటరాజంగౌడ్,సహాయ కార్యదర్శులుగా ముస్కు అశోక్,వీరగోని కిరణ్,కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు.

## మాదక పదార్థాలకు బానిసలై

# జీవితాలు నాశనం చేసుకోవద్దు

### కరీంనగర్ సిపి సుబ్బారాయుడు



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 17 (మనం న్యూస్)ఃయువత మాదక పదార్థాలు, ద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు అన్నారు. ఎక్కువశాతం మంది యువత మాదక పదార్థాలు, ద్రవ్యాలను మొదట సరదాగా తీసుకుని తర్వాత బానిసలుగా మారుతున్నారని చెప్పారు. శుక్రవారం కమిషనరేట్ కేంద్రంలోని ఓపెన్ థియేటర్ ఆవరణలో మాదక పదార్థాలు వాటి దుష్పరిణామాలు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక పదార్థాల మత్తులో యువత ఉన్మాదులుగా మారి హింసాయుత సంఘటనలకు పాల్పడుతున్నారన్నారు. మాదక పదార్థాలకు బానిసలుగా మారినట్లయితే వారి తల్లిదండ్రులు, కుటుంబం, స్నేహితులు, సమాజంపై వారి ప్రభావం పడుతుందని తెలిపారు. జీవితాలను ఉజ్వలంగా తీర్చుదిద్దుకోవాల్సిన వయస్సులో ఎక్కువశాతం యువత మాదక పదార్థాలు, ద్రవ్యాలకు బానిసలుగా మారడం వల్ల వారి జీవితాలు ఎందుకు పనిరాకుండా పోవడమే కాకుండా అభివృద్ధి కుంటుపడేందుకు కూడా కారణం అవుతున్నారని చెప్పారు. 'డ్రగ్ ఫ్రీ కరీంనగర్ ' లక్ష్యంతో పోలీస్ శాఖ కృషిచేస్తూ గంజాయి అక్రమ రవాణా, ఇతర మత్తుపదార్థాలు పానీయాల నియంత్రణకు పకడ్బందీ చర్యలను తీసుకుంటోందని, ఇందులో భాగంగా అక్రమ రవాణాల నియంత్రణ కోసం తనిఖీలు, దాడులను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. యువతను సన్మార్గంలో పయనింపజేయాలనే ఉద్దేశంతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'డ్రగ్ ఫ్రీ' కరీంనగర్ ఏర్పాటులో అన్నివర్గాలకు చెందిన ప్రజలు భాగస్వాములు కావాలని సిపి పిలుపునిచ్చారు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, ద్రవ్యాలను సేవించి పట్టుబడిన వారికి వారి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి, ఇతర మాదక పదార్థాలు, ద్రవ్యాలు అక్రమ రవాణాలకు పాల్పడినా, విక్రయించినా వారిపై కేసులు నమోదు చేయడంతోటు హిస్టరీషీట్లను తెరువడం జరుగుతుందని స్పష్టం చేశారు. గంజాయితో పాటు ఇతర రకాల పదార్థాలు, ద్రవ్యాల విక్రయాలు, అక్రమ రవాణాకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడంతో పాటు ప్రోత్సాహకరంగా నగదు పారితోషికాన్ని అందజేస్తామని ప్రకటించారు. గంజాయి, ఇతర రకాల మత్తుపదార్థాలకు విక్రయించిన, రవాణాకు పాల్పడిన వారిపై ఇప్పటి వరకు కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా 20 మందిపై పీడీయాక్ట్ ను అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్, రూరల్ ఏసిపిలు తుల శ్రీనివాసరావు, కరుణాకర్ రావు, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు లక్ష్మీబాబు, దామోదర్ రెడ్డి, పర్శ రమేష్, వైద్యులు కొమ్ము కిరణ్, సైకాలజిస్ట్, కౌన్సిలర్ డాక్టర్ గాలిపల్లి నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 17,(మనం న్యూస్) : సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ గాందె రాధిక, ఎంపీపీ రాణి సురేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డిలు కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి దిక్సూచిలా మారాయన్నారు.అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు, గర్భిణీ, బాలింతలకు పండ్లను పంపిణీ చేయడంతో పాటుగా, బాలింత మహిళలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు.అలాగే పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం కరోనా మృతి చెందిన 70 కుటుంబాలకు వెయ్యి రూపాయల చొప్పున పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంద ఉమాదేవి, ముక్క రమేష్, మక్కపల్లి కుమార్. అపరాధ ముత్యం రాజు, సర్పంచ్‌లు కాసగొని నిరోషా కిరణ్, అంకూస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మంతెన శ్రీనివాస్, ఎంపీటీసీ వేణుగోపాల్‌రెడ్డి, లలిత, జయరాజ్, టీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ సంగెం ఐలయ్య, నాయకులు తాళ్లపల్లి రమేష్‌గౌడ్, పంజాల కుమారస్వామి, చింత శ్రీనివాస్, కోహెడ శ్రీదేవి, కమలాకర్, మాసాడి సమ్మరావు, గోవిందుల భాస్కర్, చందగాంధీ పంజాల శ్రీధర్, సందమల్ల బాబు, మురళీ, మధుకర్ తదితరులు ఉన్నారు.



## శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

### -మంథనిలో ప్రాచుర్యం పొందిన ఐదు శివాలయాలు

### - పశ్చిమ ముఖంగా చేసిన శ్రీ భిక్షేశ్వర స్వామి



మంథని,ఫిబ్రవరి 17 మనం న్యూస్ ః అధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో అనేక దేవాలయాలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. శనివారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మంథని పట్టణంలోని పంచ శివాలయాలు ముస్తాబయ్యాయి. శివునికి ఐద ముఖాలు ఉన్నట్లు మంథని పట్టణంలో ప్రఖ్యాతి గాంచిన ఐదు శివాలయాలు ఉండడం ఎంతో విశేషం.గోదావరి నది తీరంలో శ్రీ గౌతమేశ్వరాలయం,తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ ఓంకారేశ్వర,శ్రీ భిక్షేశ్వర ఆలయాలు అలాగే రావుల చెరువు కట్ట వీధిలో గల శ్రీ శిలేశ్వర-సిద్దేశ్వర దేవాలయాలు అనాదిగా ఎంతో ప్రాచుర్యం సంతరించుకున్నాయి. గౌతమ మహర్షి సంచరించిన గోదావరి నది తీరంలో శ్రీ గౌతమేశ్వరస్వామి గా కొలువుతీరాడు. అలాగే దేశంలోనే ఎంతో ప్రాచుర్యం పొందిన ముఖంగా వెలసిన శ్రీ బిక్షేశ్వరస్వామి కొలువుతీరి భక్తుల కోరికలు తీరుస్తుంటాడు. దక్షిణ భారతదేశంలో పశ్చిమముఖంగా వెలిసిన శ్రీ భిక్షేశ్వరస్వామి కొలువుతీరి భక్తుల కోరికలు తీరుస్తుంటాడు. దక్షిణ భారతదేశంలో పశ్చిమముఖంగా వెలిసిన ఏకైక శివాలయంగా శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రాముఖ్యత సంచరించుకుంది. ఓంకార నాదంగా శ్రీ ఓంకారేశ్వర స్వామి అలాగే ఒకే ప్రాంతంలో కొలువుతీరిన శ్రీ శిలేశ్వర -సిద్దేశ్వరస్వామి దేవాలయాల్లో ప్రతినిత్యం అభిషేకాలు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా ప్రముఖ ప్రవచనకర్త శ్రీ చాగంటి కోటేశ్వరరావు మంథని సందర్శించిన సమయంలో శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయం యొక్క ప్రాముఖ్యతను తన ప్రవచనాల్లో భక్తులకు ఎల్లప్పుడు చెబుతుంటారు. మానవుడు తన జీవితకాలంలో ఒక్కసారి అయినా శ్రీ భిక్షేశ్వర స్వామిని దర్శించుకోవాలని చెబుతుండడం విశేషం,అలాగే గోదావరి నది ఒడ్డున శ్రీ సురాబాంగేశ్వర స్వామి దేవాలయం కూడా ఎంతో ప్రాచుర్యం సంతరించుకుంది. పొలాల మధ్యలో వెలసిన శ్రీ సురాబాండేశ్వరస్వామికి ఈ మధ్యకాలంలో ఆలయం నిర్మించారు.శివరాత్రి పర్వదినం రోజున భక్తులు విశేష సంఖ్యలో గోదావరి నదిలో స్నానమాచరించిన అనంతరం భక్తిశ్రద్ధలతో ఆలయాలను సందర్శిస్తుంటారు. శివరాత్రి రోజున అర్ధరాత్రి 12 గంటలకు నిషిదళాన్ని స్వామివారికి సమర్పించడం కొరకు భక్తులు గంటలకు కొద్ది క్యూలైన్లలో వేచి ఉండి స్వామివారికి నిషిదళం సమర్పించడం ఆనవాయితీ.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 17,(మనం న్యూస్) : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బీసీ విద్యార్థి సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్‌చారి, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య, బీసీ విద్యార్థి సంఘం బాధ్యులు బోయిని ప్రశాంత్, బియ్యాని తిరుపతి, మోత్కూరి శ్రీనివాస్, పొన్నల అనిల్‌కుమార్, దొమ్మటి రాజమల్లు, మోటం వెంకటేష్, గంట సంపత్, దాసరి రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

## స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 17,(మనం న్యూస్) : పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రచయిత, సామాజిక ఉద్యమకారుడు ఆవునూరి సమ్మయ్యను రచయిత, సీనియర్ జర్నలిస్ట్ నరెడ్ల శ్రీనివాస్ స్మారకార్థం స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక చేసినట్లు స్ఫూర్తి అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పందిళ్ల శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్యోద్యమాల్లో, సామాజిక ఉద్యమాల్లో క్రియశీల పాత్రను నిర్వహించినందుకు గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 19న హుస్నాబాద్‌లో ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



వీణవంక- ఫిబ్రవరి17 (మనంన్యూస్) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యనారాయణస్వామి వ్రత పీటలు బహూకరణ

వీణవంక- ఫిబ్రవరి17 (మనంన్యూస్) : మండలంలోని కోర్కల్ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మినర్సింహస్వామి దేవస్థానంకు భక్తుల సౌకర్యార్థం కడెం అనసూర్య, సదానంద ప్రభాకర్ ,మురళీకష్ణ, పోరెడ్డి పద్మ లు శ్రీ సత్యనారాయణస్వామిపూజకు సంబంధించిన నూతన ఐదు వ్రత పీటలను ఆలయ అర్చకులకు బహూకరించినట్లు భక్తులు, మామిడి మల్లయ్య తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### సీఎం కేసీఆర్ అంటేనే ఒక చరిత్ర

### కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్

పెద్దపల్లి, ఫిబ్రవరి 17(మనం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు చాతల్ల కాంతయ్యలతో కలిసి కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అంటేనే ఒక చరిత్ర అని, వారు 2001లో తెలంగాణరాష్ట్ర సమితి పార్టీని స్థాపించి, 13సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని 2014లో సాధించి, తెలంగాణ రాష్ట్రానికి జాతిపితగా నిలిచిన మహానీయుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి మన రాష్ట్రాన్ని దేశంలోనే ఆగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్‌దే నని అన్నారు. సీఎం కేసీఆర్ లోచన విధానాలతో, ప్రతి ఒక్క రంగాన్ని అభివృద్ధి దిశలో తీసుకొని వెళ్తున్న తెలంగాణ దిక్సూచి అని కొనియాడారు. సీఎం ప్రవేశ పెట్టిన పథకాలు, సేవలు దేశానికే గర్వకారణమని, దేవ రాజకీయాల లో తనదైన శైలిలో నిలిచి, దేశానికి సేవలు అందించాలని పేర్కొన్నారు. కేసీఆర్ దేశ ప్రధాని అయితే మన తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధిపథంలో ముందు ఉంచారో అలాగే మన దేశాన్ని కూడా ప్రపంచానికి ఆదర్శంగా నిలుపుతారని అన్నారు. సీఎం కే సీఆర్ యాదాద్రి లక్ష్మినర్సింహస్వామి, కొండగట్టు అంజన్న ఆశీస్సుల తో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశ ప్రజలందరికి వారి సేవలను అందించాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ మొగురం రమేష్, సర్పంచ్ దారబోయిన నర్సింగ్‌యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, కో ఆప్షన్ సభ్యులు లాల్ మొహమ్మద్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పొలగాని సతీష్,వార్డు మెంబర్ అంకూస్,మాజీ సర్పంచులు సూరిశెట్టి రాజేశం,పొట్టాల మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కృష్ణమూర్తి, తాటిపల్లి రాజలింగం,తొగరు శ్రీనివాస్,అమరగాని శ్రీనివాస్,సంపత్,గుమ్మడి రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ జెడ్పీటీసీ అభ్యర్థి



### కండువా కప్పి ఆహ్వానించిన మండలి చీఫ్ విప్

పెద్దపల్లి, ఫిబ్రవరి 17(మనం ప్రతినిధి): పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మందల సత్యనారాయణరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు కల్వల శంకర్‌లు శుక్రవారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని శాసన మండలి చీఫ్ విప్ భానుప్రసాద్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా మండలి చీఫ్ విప్ వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. దేశంలో మోడీ పాలనకు వ్యతిరేకంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ జాతీయ పార్టీనీ స్థాపించి పెద్ద సంఖ్యలో ఇతర పార్టీల వారిని, బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మండలి చీఫ్ విప్ పిలుపు మేరకు తిరిగి సత్యనారాయణ రెడ్డి స్వంత గూటికి చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఆపర భగీరథుడు సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందని సత్యనారాయ ణరెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం తమ వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# బిసి యువజన సంఘం నూతన కార్యవర్గం

రాయికల్, ఫిబ్రవరి17 (మనం న్యూస్)ః జగిత్యాల జిల్లా రాయికల్ మండల బిసి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బండారి సాయిగౌడ్ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా బిసి యువజన సంఘం అధ్యక్షులుగా మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గాజంగి విష్ణు, ఉపాధ్యక్షులుగా అమ్ముల మనోజ్, నాగుల రమేష్, పసుపు నూరి రాజేష్, తాళ్ల సాయికుమార్, కార్యదర్శులుగా మూడపెల్లి వేణు, బోయిని నరేందర్, కార్యవర్గ సభ్యులుగా భూస వినోద్‌లను నియమిస్తున్నట్లు తెలిపారు నియామకమయ్యారు.

# శివోహం



మొదటి పేజీ తరువాయి..

ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లపై ' మనం' ప్రత్యేక కథనం..

మహాశివరాత్రి ప్రత్యేక పూజలు ఇవే..

మహాశివరాత్రిని పురస్కరించుకుని రాజన్న ఆలయంలో మూడురోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శుక్రవారం రాత్రి 9:00 గంటలకు నిశీపూజ అనంతరం మహాశివరాత్రి పూజలు ప్రారంభమవుతాయి. ఆలయంలో పలు ఆర్జిత సేవలను రద్దుచేసి భక్తులకు లఘు దర్శనం కల్పించనున్నారు. కోడెమొక్కులను యథాతథంగా కొనసాగిస్తారు. అర్ధరాత్రి 12 గంటల నుండి తెల్లవారుజామున 3 గంటల వరకు స్థానికులకు సర్వదర్శనం కల్పించనున్నారు. 18వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున 3:30 గంటల నుంచి4:00 గంటల వరకు ఆలయ శుద్ధి, మంగళవాయిద్యాలు. ఉదయం 4 నుంచి 6గంటల వరకు సుప్రభాతం, ప్రాతఃకాలపూజ, అనువంశిక అర్చకుల దర్శనం, 7గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ, 8గంటలకు రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాల సమర్పణ జరుగనుంది. సాయంత్రం 4గంటలకు శివదీక్ష మాలదారులకు దర్శనం, సాయంత్రం 6:05 గంటల నుంచి మహాలింగార్చన. రాత్రి 11:35 గంటలకు లింగోద్భవ కాలంలో 11 మంది రుత్వికులచే స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరుగుతుంది. ఆదివారం మహాశివరాత్రి ముగింపు సందర్భంగా వేకువజామున స్వామివారికి సుప్రభాతం, ప్రాతఃకాల పూజలు రోజువారి ఆర్జిత సేవలు కొనసాగించనున్నారు.

## 17 వైద్యకేంద్రాలు.. 7 సహాయ కేంద్రాలు..

జాతరకు వచ్చే భక్తులకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలను అందించనున్నారు. 17 ప్రాథమిక వైద్యచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తిప్పాపూర్, జగిత్యాల ప్రయాణ ప్రాంగణాలు, నాంపల్లిగుట్ట, అమ్మవారి కాంప్లెక్స్, ఈవో కార్యాలయం, ఆలయ ప్రధానద్వారం, వైద్యశాలలో అత్యవసచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 104, 108 వాహనాలతో పాటు రెండు బైక్ అంబులెన్సను ఆలయపరిసరాల్లో అందుబాటులో ఉంచుతున్నారు. రాజన్న ఆలయ యంత్రాంగం ఏడు చోట్ల భక్తులకు సహాయకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తిప్పాపూర్ బస్టాండ్, వంతెన వద్ద, జగిత్యాల బస్టాండ్, ఆలయం ముందు, ఆలయం ప్రచారశాఖ, పార్కింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల వద్ద సహాయకేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

## తొమ్మిది చోట్ల వాహనాలు నిలుపు స్థలాలు..

జాతరకు వచ్చే భక్తులకు వాహనాలు నిలిపేందుకు పలుచోట్ల 9ఖాళీ స్థలాలను సిద్ధం చేశారు. గుడిచెరువులో 25 ఎకరాల విస్తీర్ణంలో వీఐపీ, సాధారణ భక్తులకు వేర్వేరుగా పార్కింగ్లు ఏర్పాటు చేశారు. జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో, మున్నూరు కాపుసత్రం పక్కన, శాత్రాజుపల్లిరోడ్డులో, వేములవాడ మార్కెట్ యార్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బైపాస్ రోడ్డులో పలు స్థలాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు.భక్తుల దాహార్తిని తీర్చేందుకు రద్దీగా ఉండే 17 ప్రాంతాల్లో 19 చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.

## జాతరకు 850 ఆర్టీసీ బస్సులు..14 ఉచిత బస్సులు..

శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడకు 850 ఆర్టీసీ బస్సులను నడిపేందుకు రవాణాశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల కోసం జగిత్యాల బస్ స్టాండ్ ప్రాంతం, వేములవాడ ప్రధాన బస్టాండ్ల నుంచి ఆర్టీసీ సేవలను అందించనున్నారు. సికింద్రాబాద్ బస్టాండ్ నుంచి రోజూ ప్రతి పదినిమిషాలకు ఒక్కబస్సు, జాతర ప్రత్యేకబస్సులు, సాధారణ బస్సులను నడిపిస్తారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, బోధన్, కామారెడ్డిల బస్టాండ్ల నుంచి నిర్విరామంగా నడిపించనున్నారు. మరో 14 మిని బస్సులను పట్టణంలో బస్టాండ్ల నుంచి ఆలయానికి ఉచితంగా నడిపించనున్నారు.

## ఆలయంలో భారీ భద్రత...

వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో తరళివచ్చే భక్తుల కోసం పోలీసుయంత్రాంగం భారీ ఏర్పాట్లు చేపట్టింది. ఆలయ పరిసరాలు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో 245 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను పర్యవేక్షించనున్నారు. 2 వేల మంది పోలీసులు ఆరుగురు డీఎస్పీలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. 25మంది సీఐలు, 121మంది ఎస్ఐలు, 233 మంది ఎఎస్ఐలు, 88 మంది మహిళా పోలీసులు, అందుబాటులో ఉన్నారు. 459 మంది హోంగార్డుల సేవలను వినియోగించు కోనున్నారు. జాతరలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పోలీసులను అవసరం బట్టి వినియోగించుకున్నారు. క్యూలైన్లల్లో తొక్కిసలాట జరుగకుండా చర్యల కోసం సిబ్బందిని కేటాయించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచి, ఐడీ పార్టీ పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహించనున్నారు. అత్యాధునికమైన మెటల్ డిటెక్టర్, బాంబ్, డాగ్ స్క్వాడ్ ఎప్పటికప్పుడు సోదాలు చేయనున్నారు. అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో జాతరలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటే తక్షణమే స్పందించేందుకు మూడు అగ్నిమాపక వాహనాలు, మూడు మొబైల్ వాహనాలను అందుబాటులో పెట్టారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి..

జాతరకు పెద్దసంఖ్యలో భక్తులు రానుండంతో వేములవాడ పురపాలక ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలో భక్తులు సంచరించే ప్రాంతాల్లో పురపాలకసంఘం పారిశుద్ధ్య నిర్వాహణ చూసుకోనుంది. ఆలయం, ఆలయ వసతిగృహాల్లో ఆలయ అధికారులు పర్యవేక్షించనున్నారు. 600 మంది కార్మికులను వినియోగిస్తున్నారు. ఇతర జిల్లాల్లోని మున్సిపల్ కార్మికులను ఉపయోగించుకుంటున్నారు. ఇందుకోసం పట్టనాన్ని జోన్లుగా విభజించి పారిశుద్ధ్య పనులు చేపట్టనున్నారు. పట్టణంలోని రోడ్లను శుభ్రపరిచేందుకు ఇతర పట్టణాల నుంచి శుభ్రపరిచే రెండు వాహనాలను తెప్పించారు. పోగైన చెత్తను సేకరించేందుకు 30 వాహనాలను సిద్ధం చేస్తున్నారు. దోమలు సంచరించకుండా ఫాగింగ్ యంత్రాలను వినియోగిస్తున్నారు. జనసందోహ ప్రాంతాల్లో డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయనున్నారు. ఆరుచోట్ల మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. జాతర వేడుకలకు తరళివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వారి అవసరాల కోసం పలు చోట్ల 228 మరుగు దొడ్లను నిర్మించారు. పారిశుద్ధ్యానికి సంబంధించిన వస్తువులను కొనుగోలు చేశారు. భక్తులు సంచరించే పలు ప్రాంతాల్లో చెత్త వేసేందుకు డస్ట్ బిన్లను ఏర్పాటు చేశారు.

## మాన్యవార్ కాన్షిరాం విగ్రహావిష్కరణకు అందరూ ఆహ్వానితులే



పెద్దపల్లి, ఫిబ్రవరి 17(మనం ప్రతినిధి): మార్చి-4న మాన్యవార్ కాన్షిరామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావల్సిందిగా ఆప్తులకు ఆహ్వాన పత్రికను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ (సన్నీ)అందించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా కూడలిలో ఏర్పాటు చేసిన మాన్యవార్ కాన్షిరాం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన సోదరి స్వరన్ కౌర్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ మహాకార్యానికి రావాల్సిందిగా ఆప్తులకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## 8వ వార్డులో నిర్విరామంగా స్వచ్ఛ శుక్రవారం



పెద్దపల్లి, ఫిబ్రవరి 17(మనం ప్రతినిధి): పెద్దపల్లి పురపాలక సంఘం పరిధిలోని 8వ వార్డులో కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా స్వచ్ఛ శుక్రవారంలో పాల్గొంటున్నారు. డ్రైనేజీలను శుభ్రం చేయిస్తూ, పిచ్చి మొక్కలను తొలగింపు, క్లోరినేషన్ పనులను నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్‌రెడ్డి, అల్కా జవాన్, జయరాజ్,సిబ్బంది సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో స్టాఫ్ రిపోర్టర్లు & రిపోర్టర్లు గా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగు భాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

మంచిర్యాల, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలలో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు రిపోర్టర్లు కావలెను.
అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన,
కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు
కె. తిరుపతి రెడ్డి
సెల్ : 83339 98076